నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 20 మే 2024 పేజీలు 8

## లూజుగా పెట్రోల్,డీజిల్ విక్రయించరాదు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ఈనెల 6వ తేదీ ముగిసేంతవరకు పెట్రోల్ బంకు యాజమాన్యాలు లూజుగా పెట్రోల్ గానీ డీజిల్ గానీ విక్రయించరాదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో సాధారణ ఎన్నికలకు సంబంధించి వచ్చే జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించే నిమిత్తం ఈనెల 6వ తేదీ ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పెట్రోల్ బంక్ యాజమాన్యాలు ఎట్టి పరిస్థితులలో లూజుగా సీసాలలో గాని, కాన్లలో తరువాయి 2లో..

### వర్ల రామయ్య
## అసత్య ప్రచారాలు మానుకోవాలి
### ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకుడు వర్ల రామయ్య వైసీపీ పై నిందలు వేయటం మానుకోవాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి వైయస్



జగన్ సిఫార్సుల మేరకు పోలీస్ అధికారులను మార్చారని అందువల్లే గొడవలు జరిగాయని ఆయన ఆరోపించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. మాజీ పోలీస్ అధికారైన వర్ల రామయ్య కు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా అధికారుల బదిలీలు, సస్పెన్షన్లు లాంటివన్నీ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతాయని తెలీదా అని వెల్లంపల్లి ప్రశ్నించారు., రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు తరువాయి 2లో..

## టిడిపి నేతలపై దాడి చెయ్యటం హేయం!

### రంగన్నగూడెంలో 'ఆళ్ళ' ను పరామర్శించిన 'యార్లగడ్డ'

హనుమాన్ జంక్షన్, మే 19, మేజర్ న్యూస్ : గన్నవరం నియోజకవర్గంలో ఓటమి భయంతోనే పోలింగ్ రోజున వైసీపీ శ్రేణులు కొత్తమల్లవల్లితో సహా అనేక గ్రామాల్లో టిడిపి నాయకులు పై దాడులు చేశారని, టిడిపి నేతలపై దాడిచేయటం హేయం అని గన్నవరం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఇటీవల కొత్త మల్లవల్లిలో జరిగిన ఎన్నికల సందర్భంగా వైసీపీ శ్రేణుల దాడికి గురైన రాష్ట్ర టిడిపి నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావును రంగన్నగూడెంలో ఆయన నివాసంలో ఆదివారం టిడిపి నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా దాడికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం నుంచి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికలలో పోలింగ్ రోజున అసెంబ్లీ టిడిపి అభ్యర్ధి అయిన నాకు, పార్లమెంట్ జనసేన అభ్యర్ధి అయిన బాలసౌరి కి ఓటర్ల నుండి విపరీతమైన సానుకూల స్పందన ఉందని, అందువల్లే వైసీపీ శ్రేణులు ఈర్ష్యాఅసూయలతో దాడులు చేశారని, నియోజకవర్గంలో పోలింగ్ రోజున నాలుగైదు గంటలు నిలబడి ఎంతో సహనంతో ఓటర్లు ఓటు వేశారని దానివల్ల 84.80% పోలయ్యిందని, గన్నవరం నుంచి నాకు, మచిలీపట్నం పార్లమెంటు ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్ధి వల్లభనేని బాలసౌరికి మంచి మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ టిడిపి పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన 'ఆళ్ళ' పోలింగ్ రోజున కొత్తమల్లవల్లిలో వైసీపీ ఏజెంట్లు, ఎన్నికల కమిషన్ మార్గదర్శక సూత్రాల ప్రకారం ఓటర్లుగా నమోదైన మల్లవల్లి పారిశ్రామికవాడకు చెందిన ఓటర్లను ఓటు వెయ్యకుండా అడ్డుకున్నందుకు ఎన్నికల ఏజెంట్ గా అక్కడికి వెళ్లిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పోలింగ్ ఆఫీసర్ ను వివరణ కోరి, ఓటర్ లిస్ట్ లో పేరు ఉన్న అందరికీ ఓటుహక్కు కల్పించాలని సూచించి అనంతరం మిగిలిన గ్రామాల్లో పోలింగ్ సరళిని పరిశీలించి బయటికి వచ్చే క్రమంలో వైసీపీ శ్రేణులు కర్రలతో, రాడ్లతో 'ఆళ్ళ' మీద దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త మల్లవల్లిలో శాంతి భద్రతలను కఠినంగా అమలుపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల



ధశరధరామయ్య, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్, గ్రామ తెలుగు మహిళాఅధ్యక్షురాలు దోనవల్లి నాగశిరోమణి, మండల టిడిపి నాయకులు తుమ్మల ఉదయ్, కొండపల్లి వెంకటేశ్వరరావు, గండేపూడి నితీష్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు పల్లగాని వీరాంజనేయులు, గరికపాటి శంకర్, కళ్ళే వెంకటేశ్వరరావు, బెజవాడ వెంకటకృష్ణారావు, కనకవల్లి శేషగిరిరావు, మందపాటి రాంబాబు, అలుగుల ఆనందబాబు, కొల్లి సత్యన్నారాయణ, తుమ్మల శ్రీనివాసరావు, కసుకుర్తి కృష్ణకిషోర్, ఆలూరు సురేష్, యువత నాయకులు ఆలపాటి రాంబాబు, కాట్రు సురేష్, వెనిగళ్ళ జ్ఞానశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఇటీవల హనుమాన్ తరువాయి 2లో..

### ఎలక్షన్ ఆధారిత కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి
## చాట్ షీట్ దాఖలు చేయాలి

### జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : 13-5-2024వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులన్నీటిని త్వరితగతిన విచారణ పూర్తి చేసి, చార్షీట్ దాఖలు చేయాలని ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరం నందు జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకటేశ్వరరావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్‌విడి ప్రసాద్, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటినుండి ఎన్నికలు పూర్తయ్యే సమయం వరకు ఎలక్షన్ ఆధారితంగా నమోదైన ప్రతి ఒక్క కేసును క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆ కేసు పై డిఎస్పి స్థాయి అధికారి యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని, సాధ్యమైనంతవరకు కేసులన్నీటి యొక్క విచారణ త్వరగా పూర్తి చేయాలి. నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారికి చట్ట ప్రకారం శిక్షపడేలా చేయడంలో ప్రతి ఒక్కరు ప్రత్యేక భూమిక పోషించాలని ఎస్పీ సూచించారు. అందరి యొక్క తోడ్పాటుతో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశాము. అలాగే రేపు జరగబోవు కౌంటింగ్ లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కోడ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన వారిపై చర్యలు ఉపక్రమించాలని అన్నిటికీ ముందస్తుగా సిద్ధంగా ఉండాలని తెలిపారు.



### జొన్నలగడ్డ మాధవికి అప్పాజీ నుంచి
## బంగారు పతకం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : భగవద్గీత పఠనంపై చేస్తున్న సేవలను గుర్తించి జొన్నలగడ్డ మాధవి కి మైసూరు గణపతి సచ్చిదానంద స్వామి బంగారు పతకం ప్రశంసా పత్రం అందచేశారు. మైసూరు



ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో జొన్నలగడ్డ మాధవితో పాటు సిహెచ్ శ్రీదేవి తదితరులను మైసూరు ఆశ్రమంలో లో బంగారు పతకాలతో సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచారిణి గా ఉంటూ పలు దేవాలయాలలో, పాఠశాలల్లో భగవద్గీత శ్లోకాలపై మాధవి ఉపన్యాసాలు ఇస్తున్నారు. విద్యార్థులకు రామాయణ, తరువాయి 2లో..

## ఉచిత యోగా నిర్వాహకునికి అత్యంత పురస్కారం

విజయవాడ, మేజర్ న్యూస్: విజయవాడ సెంట్రల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంఘ సేవకులను గుర్తించి వారికి తగిన పురస్కారాలు అందించాలనే తలంపుతో ఆదివారం విజయవాడలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సింధు ప్రసాద్, సెక్రటరీ జి.వి.ఎస్.ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ




సేవకులకు పురస్కారాలు అందించారు.ముఖ్యంగా ఎన్నో సంవత్సరాలుగా ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా ప్రజారోగ్యమే ముఖ్యంగా భావిస్తూ, తనలోని ప్రతిభ పదిమంది ఆరోగ్యానికి మంచి జరగాలనే సత్సంకల్పంతో "యోగా" అనే తనలోని ప్రతిభతో తాతోలు శివ సుబ్రహ్మణ్యం (నాని) విజయవాడ నగర వాసులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సింధు ప్రసాద్ మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా ఎవరూ ఎలాంటి పని చేయని నేటి కాలంలో ప్రజలకోసం , ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా తాతోలు శివ సుబ్రహ్మణ్యం ఇంతటి మహా కార్యక్రమాన్ని నిర్వహి తరువాయి 2లో..

## లోకేష్ కు ఎమ్మెల్యే నివాళులు

నందిగామ, మే 19, మేజర్ న్యూస్: పట్టణంలోని 11 వ వార్డు నేతాజీ నగర్ లో వేమవరపు ఆనంద్ రావు కుమారుడు లోకేష్ మృతి చెందడంతో



ఆదివారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు వీరస్వామి నివాళులు

నందిగామ, మే 19, మేజర్ న్యూస్:స్వాతంత్ర సమరయోధుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు, తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన మహానుభావుడు, భావితరాలకు ఆదర్శప్రాయుడు, రాజకీయ దురంధరుడు, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు నందిగామ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరాస్వామిన్ అర్పించారు. చిత్రపటానికి పూలమాలు వేసి ఆయన చేసిన సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాలోనా టిడిపి నాయకులు, కంచల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




(మొదటిపేజీ తరువాయి)

## లూజుగా పెట్రోల్,డీజిల్ విక్రయించరాదు

గాని ఇతరత్రా విక్రయించరాదని జిల్లా ఎన్నికల అధికారి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను జిల్లా పౌరసరఫరాల అధికారితో పాటు గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దారులు కచ్చితంగా అమలు అయ్యేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అవతరణలో సూచించారు.

## టిడిపి నేతలపై దాడి చెయ్యటం హేయం!

జంక్షన్ లో జరిగిన పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో ప్రమాదానికిగురై మృతిచెందిన వెనిగళ్ళ శ్రీనివాసరావు కుటుంబసభ్యులను యార్లగడ్డ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

అంతకు ముందు ఆదివారం ఉదయం బాపులపాడు మండలం కొత్తపల్లి గ్రామంలో యార్లగడ్డ అభిమాని నల్ల కుమార్ - పార్వతి కుమార్తెల ఓణీల ఫంక్షన్ లో యార్లగడ్డ పాల్గొని పిల్లలకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలోని కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని యార్లగడ్డతో ఫోటోలు దిగారు. ఈ క్రమంలో గన్నవరం నియోజకవర్గానికి కాబోయే ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అంటూ నినాదాలు చేశారు.

## చాట్ షీట్ దాఖలు చేయాలి

అయిన డీజీపీ , సిఎస్ లు వాటిని అమలు చేస్తారని కూడా తెలియని వర్ల రామయ్య లాంటి నాయకుడు ఉండటం రాష్ట్రానికి పట్టిన దరిద్రమన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా బదిలీలపై ముఖ్యమంత్రి, మంత్రులు నిర్ణయాలు తీసుకోరన్నారు. అధికారులపై నివేదికలను ఎన్నికల కమిషన్ డీజీపిని కోరితే ఆయన నివేదిక ఇచ్చారన్నారు. అధికారులు ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి జగన్ మీద మోపటం వర్ల రామయ్యకు ఎంత విషయ పరిజ్ఞానం ఉందో తెలుస్తుందన్నారు. ఇలాంటి అజ్ఞానం కలిగిన ప్రతిపక్ష నాయకులు ప్రజలకు ఏం మేలు చేస్తారన్నారు.

## బంగారు పతకం

మహాభారత, మహా భాగవత కథలను వినిపిస్తున్నారు. ధార్మిక, ఆధ్యాత్మిక అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. అప్పాజీ నుంచి మైసూరు ఆశ్రమంలో బంగారు పతకం అందుకున్న సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ సేవకులు తుర్లపాటి ప్రసాద్ తో పాటు వివిధ సాహిత్య సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.




## ఉచిత యోగా నిర్వాహకునికి అత్యంత పురస్కారం

స్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని,ఈ సేవలు అందరూ ఉపయోగించుకోవాలని, నేటి తరానికి "యోగా" అనేది తప్పనిసరి అని, ముఖ్యంగా పిల్లలకు తప్పనిసరిగా డైలీ యోగా చేసే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈయన ఉచిత యోగా శిక్షణతో ఎంతో మంది ఆరోగ్యవంతులుగా మారామని తెలిపారని, ప్రధాని మోడీ సూచన మేరకు దేశం మొత్తం యోగా వైపు చూస్తుం దని,ఎక్కువ శాతం మంది మంచి ఆరోగ్యం కోసం యోగా కి అలవాటుపడ్డరని తెలుపుతూ ఇంతటి సత్కార్యాన్ని ఉచితంగా అందిస్తున్న తాతోలు శివ సుబ్రహ్మణ్యం ను అభినందిస్తూ శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు.అదేవిధంగా ఇలానే ప్రజ లకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందాలని, తమ సంస్థ ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని, ఇలాంటి సంఘ సేవకులను గుర్తించి ప్రోత్సహించడమే మా లక్ష్యమని తెలుపుతూ అభినందనలు తెలిపారు.

# అధికారం కోసం రెండు ప్రధాన పార్టీలు అడ్డదారులు తొక్కాయి.

గన్నవరం, మే 19, మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజలను ప్రలోబాలకు గురి చేసి అధికారం పొందడానికి రెండు ప్రధాన పార్టీలు అడ్డదారులు తొక్కాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు విమర్శించారు. ఆదివారం గన్నవరంలోని అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం గెలుపు కోసం పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తల అభినందన కార్యక్రమం జరిగింది. దీనికి సిపిఎం ఉంగుటూరు మండల నాయకులు టీవీ. లక్ష్మణ స్వామి అధ్యక్షత వహించారు. వై వి మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలు కులాన్ని రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూసాయన్నారు. డబ్బు ప్యాకేజీలు ఇచ్చి కులాల వారీగా ఓట్లు కొనుగోలు చేశారన్నారు. సిపిఎంకు ఓటు వేసే వారిని ఆదరించి బెదిరించి ఓటు వేయకుండా చేయడానికి ప్రయత్నించిన పరిస్థితి మనం చూశామన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా వేదికను దెబ్బ కొట్టడానికి ప్రయత్నించినా తట్టుకుని నిలబడిన ఎర్రజెండా నాయకులు, కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. మన పునాదులు మనం నిలబెట్టుకోవడానికి ఎన్నికల్లో పోటీ చేశామని తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగాదేశవ్యాప్తంగా ఇండియా వేదిక ఆధ్వర్యంలో పొలిటికల్ ఫైట్ జరుగుతుందని, అందులో భాగస్వాములు కావడం కోసమే గన్నవరం నియోజకవర్గంలో పోటీ చేసి ముందుకు నడిచామన్నారు. అయితే దేశంలో మరోసారి బిజెపి, రాష్ట్రంలో వైసీపీ అయినా,టిడిపి అయిన అధికారంలోకి వస్తే..మనం పోరాటాలు చేయక తప్పదన్నారు. ఎందుకంటే వీరికి ప్రజా సమస్యలు పట్టవని, జనం మీద భారాలు వేసేందుకు సిద్ధమవుతారని చెప్పారు. మళ్లీ ఎర్ర జెండా రోడ్ల మీదకు వచ్చి ఈ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. దేశంలో బిజెపికి 200 ఎంపీ సీట్లు కూడా రావని సర్వేలు చెబుతున్నాయని, అది జరిగితే ప్రజల విజయంగా భావించాలన్నారు. అయితే దేశంలో నాలుగు దశల్లో పోలింగ్ తర్వాత బిజెపి వెనుకబడిందని అర్థం చేసుకుని, ఐదు, ఆరు, ఏడు దశల్లో




జరిగే ఎన్నికల్లో మతాన్ని రెచ్చగొట్టి లాభం పొందడానికి చేయకూడని పనులు చేశారని ధ్వజమెత్తారు. ఒరిస్సాలో అమిత్ షా ప్రసంగం చూస్తే.. ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే విధంగా ఉందన్నారు. ఏ రాష్ట్రం వెళ్ళినా బిజెపికి ఓట్లు వేయండి దేశంలో మీ రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలుపుతామని అబద్ధాలు చెబుతున్నారని చెప్పారు. మరోవైపు మత వైషమ్యాలను రెచ్చగొడుతున్నారని పండిపడ్డారు. పెట్టేలో జనం వేసిన ఓట్లు ఉన్నాయని, నాలుగో తేదీ తర్వాత ఎవరి భవిష్యత్తు ఏమిటో తేలుతుందన్నారు. మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య, పోరాట ధీరుడు అట్లూరి శ్రీమన్నారాయణ లు గన్నవరం నియోజకవర్గంలో పేదల కోసం జీవితమంతా పోరాటం చేశారని, వారి ఆశయాల బాటలో నడుస్తామన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో సిపిఎం గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రధాన పార్టీలు ఇద్దరికి లైఫ్ అండ్ డెత్ కావడంతో తీవ్రమైన పోటీ జరిగిందన్నారు. ఐపాక్ సర్వే పేరుతో జగన్ గెలుస్తాడని, పీకే సర్వేలో టిడిపి కూటమి గెలుస్తుందని తెలిపారు. ఇది తెలవాలంటే నాలుగో తేదీ వరకు ఆగాలన్నారు. ప్రజలను రాజకీయంగా, కులాల వారీగా రెండు గ్రూపులుగా విడగొట్టారని, ఎవరికి వారు రాజకీయంగా లబ్ధి పొందడానికి మద్యం,డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టారని చెప్పారు. ఇంత జరిగిన సిపిఎం నాయకులు కార్యకర్తలు మనోధైర్యంతో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఎర్రజెండాకు ఓటు వేయాలని ప్రచారం చేయడం విశేషం అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో రెండు పెద్ద సభలు కూడా నిర్వహించామని, పోలింగ్ రోజున కూడా ఓటర్లను తీసుకువచ్చి పోలింగ్ చేయించుకున్నామని వివరించారు. రెండు నెలపాటు జరిగిన ఎన్నికల కృషిలో పార్టీ కార్యకర్తలు చేసిన కృషి ఎనలేనిదన్నారు.

తొలుత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి వై. వెంకటేశ్వరరావు, అట్లూరి శ్రీమన్నారాయణ చిత్రపటానికి ఆర్. రఘు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గన్నవరం నియోజకవర్గం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, సీనియర్ న్యాయవాది అనుమో లు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకి పేదరికం అడ్డంకి కారాదు

### సంకాబత్తుల వెంకట్ : హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ.

గన్నవరం, మే 19, మేజర్ న్యూస్:హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడ బషీర్ సహకారంతో ఇంజనీరింగ్ చదువుతున్న సుష్మితకు ఆదివారం లాప్ టాప్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్



మాట్లాడుతూ చదువుకి పేదరికం అడ్డంకి కారాదని అప్పుడే సమా సమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు. గన్నవరం మండలం రాయ్ నగర్ చెందిన సుస్మిత ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కాలేజి మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతుందని, చదువులో ఎప్పుడూ ముందు ఉండే సుస్మిత కి ఆకస్మికంగా తండ్రిని కోల్పోవడంతో చదువు బాధ్యత తల్లి మీద పడిందని, తల్లి కల్పన కూలీ పనులు చేసుకుంటూ పిల్లలను చదివిస్తుందని దానిలో భాగంగా ల్యాబ్టేప్ అత్యంత అవసరమని మా కార్యాలయం నకు వచ్చి తెలపడంతో డోనర్ బషీర్ తో మాట్లాడి ల్యాబ్టేప్ సమకూర్చారడం జరిగింది.చదువుకి పేదరికం ఎటువంటి పరిస్థితులలో అడ్డంకి రాకూడదని ఆయన అన్నారు.గతంలో కూడా కల్పన కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సహకారం చేసామని వెంకట్ తెలిపారు. దాత బషీర్ కి, హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ కి సుష్మిత తల్లి కల్పన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నందిగామలో సుందరయ్య వర్ధంతి వేడుకలు

నందిగామ, మే 19, మేజర్ న్యూస్:సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డివిఆర్ కాలనీ 18 వ వార్డులో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూపుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతికమ్యూనిస్టు నాయకుడు,తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు అని పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య (1913 %-% 1985) ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు,తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి. తన పేరులోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నారని తెలిపారు. పిల్లలు పుడితే తనలో ఎక్కడ స్వార్థం పెరిగిపోతుందనే భావనతో భార్యతో సంప్రదించి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుని తన యావత్ జీవితాన్ని ప్రజల కోసం వెచ్చించిన మహా మనిషి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం,బచ్చలకూరి లాజర్ ,షేక్ హుస్సేన్, పుల్లయ్య, గంగాధర్, ఉప్పు శ్రీను, రోశయ్య,కరీముల్లా,సైదా, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

జగ్గయ్యపేట, మే 19, మేజర్ న్యూస్: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్, డి వి ఆర్ నగర్ లోని సుందరయ్య భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ లో సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శి సోమోదు నాగమణి, సుందరయ్య భవన్ లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోటా కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట కృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు అన్నారు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి తన పేరులోని రెడ్డి అనే కులసూచికను తొలగించు కున్నాడు. పిల్లలు పుడితే తనలో ఎక్కడ స్వార్థం పెరిగిపోతుందనే భావనతో భార్యతో సంప్రదించి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుని తన



యావత్ జీవితాన్ని ప్రజల కోసం వెచ్చించిన మహా మనిషి, సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎం లోని ముఖ్య నాయకురాలు తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంట్ లో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకుడిగా, పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ పనిచేశాడు. వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి దాసరి నాగేశ్వరరావు, దంతాల వెంకటేశ్వర్లు కోట రవికుమార్, కె శ్రీనివాసరావు, వి వి రాంప్రసాద్, బూచమ్మ, ఎస్ రామనాథం, జె వెంకటరావు, రావేళ్ల శేషు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకం పై విద్యార్థులకు అవగాహన

జగ్గయ్యపేట, మే 19, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ సంచాలకులు ఆదేశాలు మేరకు ఆదివారం జగ్గయ్యపేట పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులు చే పుస్తక పఠనంలో భాగంగా కథలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదివి అనంతరం ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు జాతీయ పతాకం పై విద్యార్థులు అవగాహన కల్పించి విద్యార్థులు జాతీయ పతాకాలతో దేశభక్తి గీతాలు ఆలపిస్తూ



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారిణి ఆలేటి ప్రభ, శ్యామల,సత్యావతి పాల్గొన్నారు.

## దేవాలయ చీరలు, జాకెట్ ముక్కలు బహిరంగ వేలం

నందిగామ, మే 18, మేజర్ న్యూస్: మండలం లోని లింగాలపాడు గ్రామములో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి ఆలయంలో ఈనెల 20,21వ తేదీ సోమ, మంగళవారాల్లో భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరలు, జాకెట్ ముక్కలు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్చార్జి ఈవో ఫణికుమార్ తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలు కనుగుణంగా ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే చీరలు జాకెట్ ముక్కల బహిరంగ వేలం కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని బాలయ్య ఇన్చార్జి ఏవో ఫణి కుమార్ కోరారు.

## అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు కు రూ.లక్ష ఆర్థిక సాయం చేసిన విక్కుర్తి శ్రీనివాస్

మచిలీపట్నం మేజర్ న్యూస్: తాయిలాండ్ మార్చ్ లో జరిగిన ముయ్థాయి బాక్సింగ్ వరల్డ్ చాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన అశోక్ కుమార్.వచ్చే నెల నార్త్ అమెరికాలో జరగనున్న మరో ప్రపంచ పోటీకి



హాజరు అవుతున్న అశోక్ కుమార్..ప్రభుత్వం నుంచి సహకారం లేక పోవడంతో తన వంతు సాయంగా లక్ష ఆర్థిక సాయం చేసిన విక్కుర్తి శ్రీనివాస్..మత్స్యకార గ్రామం నుంచి ప్రపంచ స్థాయి బాక్సర్ తయారు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన శ్రీనివాస్..బాక్సర్ అశోక్ కుమార్ గుంటూరు జిల్లాకు నిజాంపట్నం వాసి అని అతని తల్లి స్వగ్రామం ఎదురుమొండి కావడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్న శ్రీనివాస్.. దివిసీమలో క్రీడలను ప్రోత్సహిస్తామని వ్యాయామోపాధ్యాలకు హామీ ఇచ్చిన శ్రీనివాస్..ఈ కార్యక్రమం లో వివిధ వర్గాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మంగారి జీవసమాది రోజు ప్రత్యేక పూజలు

మచిలీపట్నం, మేజర్న్యూస్ : స్థానిక బలరాముని పేట లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చెరువు వద్ద పోతులూరి వీరబ్రహ్మం మఠం వద్ద బ్రహ్మంగారి జీవ



సమాది అయిన రోజు పురస్కరించుకొని బ్రహ్మంగారి విగ్రహానికి పూజలు, అభిషేకాలు చేశారు. ఎంతో పురాతనమైన 1961 సంవత్సరంలో కొండయ్య దాస్ అనే సాధు ఇచ్చుట బ్రహ్మంగారి విగ్రహాన్ని పెట్టి ఆయన చెప్పిన కాలజ్ఞానం గురించి ప్రజలకు తెలియపరిచేవాడు. మోతుకూరి వీర రాఘవయ్య అనే వ్యక్తి సాధువు తో కలిసి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మఠాన్ని అభివృద్ధి చేశారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో అఖండ దీపారాధన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేవారు. తదనంతరం ఆయన కుమారుడు మోతుకూరి శివరామ ప్రసాద్ కార్యక్రమా లను కొనసాగిస్తున్నారు. విన్నకోట రమణమూర్తి, మరికొంతమంది భక్తుల సహకారంతో వీరబ్రహ్మం జీవ సమాధి అయిన రోజు పురస్కరించుకొని భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి దర్శన్, పైలా నర్సయ్య, రాయన నాగబాబు, బసవ కేశవరావు, కాగిత ఉదయభాను, కాగిత అఖిల, ఈశ్వరమ్మ,యశ్వంత్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకం

**ఎల్.ఎస్.ఎస్.వి.డి. హనుమంతరావు**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : నేటి సమాజంలో సమాజ సేవలో ప్రభుత్వాల కంటే స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమైంది అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్ ఎస్ ఎస్ వి డి హను మంతరావు అన్నారు. ఆదివారం లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో మచిలీపట్నం ముస్తాఖాన్ పేట దేవుడుతోట ఎస్టీ కాలనీలో 250 మందికి అన్నదాన కార్యక్రమం, పళ్ళు పౌష్టికాహారాన్ని పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన హనుమంతరావు మాట్లాడుతూ లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా ఇతర ప్రాంతాల నుండి దాతలు మచిలీపట్నంలో పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ వర్దినీడి శ్రీకాంత్ లంకిశెట్టి దీప్తి, ఆశ్రిత సహకారంతో ఆకలితో ఉన్న ఎస్టీ కాలనీలో



పేదవారికి ఆకలి తీర్చడం దేవుడు సేవతో సమానం అన్నారు. ఫ్రెండ్ సర్కిల్ కన్వీనర్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా నిరుపేదలకు నిరంతరం అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు,అగ్నిప్రమాద బాధితులకు చేదోడుగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలియజేశారు. ప్రభుత్వపరంగా ఎస్టీ కాలనీలు డెవలప్ చేయాలని వారికి కేటాయించిన నిధులు క్షేత్రస్థాయిలో వారికి అందే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు. కాలేకన్పేట మున్సిపల్ హైస్కూల్లో ఎస్టీ కాలనీ చెందిన పదవ తరగతి విద్యార్థి 475 మార్కులు సాధించడం మంచి పరిణామమని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, లంకిశెట్టి నీరజ, తాడేపల్లి రమేష్, మల్లంపల్లి రామాంజనేయులు బాబు, సీతంశెట్టి పవన్, ఆంజనేయులు, తాడేపల్లి తన్మయి, ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

## బాటిళ్లలో పెట్రోలు విక్రయించొద్దు

**నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్**

కంచికచర్ల మే 19 మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బాటిళ్లు, కంటైనర్లలో, ఇతర ఏ పద్ధతుల్లో లూస్ పెట్రోల్ విక్రయించొద్దని పెట్రోల్ బంక్ యజమానులను సీఐ చంద్రశేఖర్ ఆదేశించారు. కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు లూస్ పెట్రోల్ విక్రయించకుండా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా లూస్ పెట్రోల్ విక్రయించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కస్టమర్ దారిలో బండి ఆగిపోయిందని బాటిల్ తీసుకువచ్చి పెట్రోల్ కొట్టమంటే బంకు సిబ్బందిని ఇచ్చి కస్టమర్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దగ్గరుండి పెట్రోల్ పోసి రావలసిందిగా బంక్ యాజమానులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక మహిళ ఎస్సై హైమావతి మరియు మండలం లోని బంక్ యాజమాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యార్లగడ్డ ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు

హనుమాన్ జంక్షన్, మే 19, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామానికి టిడిపి నేత ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు ను పరామర్శించటానికి విచ్చేసిన గన్నవరం ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, మాజీ సర్పంచ్ శ్రీమతి ఆళ్ళ మణికృష్ణ, రంగన్నగూడెం గ్రామ తెలుగు మహిళాఅధ్యక్షురాలు దోనవల్లి నాగశిరోమణి తదితరులు ఆదివారం ఉదయం హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో యార్లగడ్డ రాబోయే శాసనసభ ఎన్నికల కౌంటింగ్ లో ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేసి తీసుకువచ్చిన స్వామివారి శేషవస్త్రాన్ని యార్లగడ్డ మెడలో వేసి అక్షింతలు వేసి ఆశీర్వదించి ఆత్మీయ హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు.



